## శ్రమకు తగిన ఫలితం దక్కింది

◆ నేడే ప్రమాణ స్వీకారం ◆ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పండిత్ రావు



మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పండిత్ రావు

**వంగూరు, డిసెంబరు3 ప్రభాతవార్త:** గత40 సంవత్సరాలుగా ప్రజా సేవలో ముందుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, నాయకుడిగా ఎదిగి, ప్రజలలో గుర్తింపు పొంది, ఆది నాయకుల వద్ద పట్టు వీడని విక్రమార్కుడిలా పేరు తెచ్చుకున్న వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిత్‌రావు. గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వంగూరు మండల అధ్యక్షులుగా కొనసాగుతూ మండలంలో డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలిపించాలనే లక్ష్యంతో రాత్రి పగలు తేడా లేకుండా వృద్ధుడు అయినప్పటికీ యువ కార్యకర్తలతో మమేకమై తెల్లవారక ముందే గ్రామాలలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని, అచ్చంపేటలో డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంతో పాటు వంగూరు మండలాన్ని అభివృద్ధి పరచుకొని రాష్ట్రంలోనే వంగూరు మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిదెందుకు అవకాశం ఉంటుందని ప్రజలకు విన్నవించి ప్రజల మద్దతును కూడగట్టుకునేందుకు చేసిన కృషికి నేడు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా పదవి దక్కడంతో పండిత్‌రావు శ్రమకు తగిన ఫలితం దక్కిందని చెప్పుకోవచ్చు.వంగూరు మండల కాంగ్రెస్ పార్టీకి పెద్దన్నగా వ్యవహరిస్తూ వ్యవసాయ కుటుంబంలో పుట్టి పెరిగి ఉత్తమ రైతుగా గుర్తింపు పొంది రైతులకు,ప్రజలకు ఆదర్శంగా నిలిచి ప్రజా సేవలో ముందుండి అందరి నాయ కుడిగా పేరొందుతూ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎన్నికైన రైతు బిడ్డ పండితరావు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని, రైతు బాధలు తెలిసిన వ్యక్తిగా వ్యవసాయ రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి కావడంతో రైతు పండించిన పంటలకు ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరను కల్పించి కొనుగోలు విషయంలో అక్రమాలు చోటు చేసుకోకుండా రైతుల పక్షాన నిలబడి రైతులకున్యాయం చేసేందుకు కృషిచేస్తూ రైతుబిడ్డగా మన్ననలు పొందుతాడనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## ప్రజల ఆరోగ్య భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం



బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, డిసెంబరు 3 ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం పరిధిలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన వేముల లక్ష్మమ్మకు సీఎం రిలీఫ్‌ఫండ్ క్రిందమంజూరైన రూ.2.50 లక్షల చెక్కును హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో నాయకులు కేశమల్ల కృష్ణ, వేముల కృష్ణగౌడ్, వేముల ఆంజనేయులు గౌడ్, అనిల్ కుమార్,వెంకటేష్, కాటిక మహేష్, కేశమళ్ల మహేష్, కొప్పుల జగన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

**వెల్దండ, డిసెంబరు 3 ప్రభాతవార్త:** అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన దివ్యాంగుల విద్యార్థులకు ఎంఈఓ చంద్రుడు చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళినప్పుడు విజయం వరిస్తుందని, మీరు ఎంచుకున్న రంగంలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, ఎంఆర్సి సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మాట్లాడాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు3 ప్రభాతవార్త:** నారాయణపేట సర్కిల్ ఆఫీస్ పరిధిలో 13 మంది కానిస్టేబుల్స్‌ను నారాయణపేట కి 05, రూరల్ పోలీస్ స్టేషన్ కి, 04, దామరగిద్దకు 04 ఇవ్వడం జరిగింది. వారితో గురువారం సీఐ శివశంకర్ మాట్లాడి విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రజలకు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వారికి న్యాయం జరుగుతుందని భరోసా, భద్రత కల్పించాలని, వారితో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ప్రతి ఒక్కరూ అన్ని రకాల విధులు నిర్వర్తించాలని , స్టేషన్ రైటర్, టెక్ టీమ్, కోర్టు డ్యూటీ, సమన్స్, మెడికల్, బ్లూ కోట్స్, పెట్రోకార్, రిసెప్షన్, బీట్స్, బందోబస్తు, పిటిషన్ ఎంక్వయిరీ తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ నూతన సాంకేతిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్సై రాముడు, ట్రైనీ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలోని పాత బియ్యం అమ్మకం!



కస్తూర్బా పాఠశాలలో విచారణ చేస్తున్న ఎంఈఓ

**బిజినేపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలోని పాత బియ్యం ను ప్రభుత్వ అనుమతులు లేకుండా తరలిస్తుండగా స్థానికుల చేతిలో పట్టుబడిన సంఘటన మంగళవారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో కొన్నేళ్లుగా ముక్కిన పాత బియ్యం ఉండడంతో వాటిని తీసుకెళ్లేందుకు మంగనూరుకు చెందిన వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో మంగళవారం నాడువాహనంలో పాత బియ్యంను తరలించేందుకు సిద్ధం కావడంతో కొందరు స్థానికులు అనుమ తులు లేకుండా తరలిస్తున్న పాత బియ్యాన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు.ప్రభుత్వ అనుమ తులు లేకుండా ముక్కిన పాత బియ్యం అయినా అమ్మడానికి వీల్లేదని ఎంఈఓ రఘునాథ శర్మ విచారణలో పేర్కొన్నారు. ముక్కిన బియ్యం పై గతంలోనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఎస్ఓ చెప్పారు.ఆటోలో తరలించిన బియ్యం దాదాపు రెండు క్వింటాళ్ల వరకు ఉంటాయని, బియ్యం తరలింపుపై స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మికి నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు. బియ్యం తరలించిన ఆటోను పోలీస్ స్టేషన్లో ఉంచారు.

## రేపు పీయూలో ప్రాంగణ ఎంపికలు

**మహబూబ్‌నగర్, బ్యూరో డిసెంబరు 3 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ పీజీ కాలేజీ లో సెమినార్ హాల్లో ఈ నెల 5న(గురువారం) ఎంబిఏ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలు ఉంటాయని ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్ ఒక ప్రకటన లో తెలిపారు. ప్లేస్మెంట్ అధికారి డా అర్జున్ కుమార్ మాట్లాడుతూ హెచ్డిఎఫ్సి బ్యాంకు వాళ్ళు పీ బి సేల్స్ ఆఫీసర్ కోసం నియామకాలు చేపడుతున్నారని,ప్రారంభ వేతనం రూ.30,000 నుంచి రూ.45,000 వరకు ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఇంటర్వ్యూ కి హాజరు కావాలని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**బాలానగర్ డిసెంబరు3 ప్రభాతవార్త:** బాలానగర్ మండలం పెద్దాయపల్లి చౌరస్తాలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. జడ్చర్ల నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న తుఫాన్ ఎదురుగా రోడ్డు దాటుతున్న ఒక వ్యక్తిని ఢీ కొట్టి, అదుపుతప్పి రోడ్డు పక్కగా చెట్టును ఢీకొట్టి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో రోడ్డు దాటుతున్న వ్యక్తి అక్కడికక్కడే మరణించగా, తుఫాన్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు ఎస్సై తిరుపాజి తెలిపారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**మాగనూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త:** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మాగనూరు మండలం నేరేడుగం గ్రామంలో ప్రాథమిక పాఠశాల స్కూల్ లో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడంజరిగినది. ఆ కార్యక్రమంలో మాగనూరు మండలం అధ్యక్షులు బాబు మాట్లాడుతూ వైకల్యం అనేది శరీరానికి తప్ప మనసుకు కాదు అని చెప్పడం జరిగినది తోటి విద్యార్థులను తోటి మిత్రులను ప్రోత్సహించి అన్ని రంగాలలో రాణించేందుకు ప్రోత్సహించాలి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శాంత లక్ష్మి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్, సిఆర్‌పి ఎల్లగౌడ్ అలాగే ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఎన్పిఆర్డి సంఘం మండల అధ్యక్షులు పి.బాబు కార్యదర్శి రవికుమార్, నేరేడుగం గ్రామ అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి ఇబ్రహీం, కోశాధికారి వెంకటమ్మ తదితరులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో నేరడుగం గ్రామ కార్యదర్శి ఇబ్రహీం కు పాఠశాల యజమాన్యం తరపున ప్రధానోపాధ్యాయులు సన్మానించడం జరిగినది అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది.

# నేడే మార్కెట్ కమిటీ పాలక వర్గం ప్రమాణ స్వీకారం

◆ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు ◆ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కానున్న మంత్రి జూపల్లి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, డిసెంబరు 3 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి సంబంధించిన సభ ఏర్పాట్లను నాయకులు పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రమా ణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎక్సైజ్ శాఖ మంత్రిజూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ఆయా మండలాల నాయకులు, రాష్ట్ర, జిల్లా సంబంధించిన మార్కెటింగ్‌శాఖ అధికారులు హాజరవుతున్నారు. సభ ఏర్పాట్లను మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా సంఘం అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, షానవాజ్‌ఖాన్, స్థానిక,వివద మండలాల నాయకులు తదితరులు పర్యవేక్షించారు.

**మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా వావిళ్ల మనీలాసంజీవ్‌కుమార్‌యాదవ్ ప్రమాణం**



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న వావిళ్ల మనీలా

కల్వకుర్తి వ్యవసాయ కమిటీకి నూతనంగా ఎన్నికైన పాలక వర్గ నేడు ప్రమాణ స్వీకారం చేపట్టనున్నారు. వావిళ్ల సంజీవ్ కుమార్ యాదవ్ భార్య వావిల్ల మనీలా సంజీవ్‌కుమార్‌యాదవ్ కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పదవులలో తెలంగాణ ఉద్యమ నేతలకుసముచిత స్థానం కల్పిస్తోంది. కల్వకుర్తి ప్రాంతానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నేతవావిళ్ల సంజీవ్ కుమార్ యాదవ్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఉమ్మ డి జిల్లాలో మొదటగా తన ఎంపీటీసీ పదవికి రాజీనామ చేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సంజీవ్ కుటుంబానికి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ పదవి కేటాయించింది. నేడు మంత్రి జూపల్లి సమక్షంలో వావిళ్ల మనీలా ప్రమాణం స్వీకారం చేయనున్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకోవాలి

◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ◆ మోడల్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



కంప్యూటర్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, డిసెంబరు3 ప్రభాతవార్త:** విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాన్ని అందిపుచ్చుకున్నప్పుడే అన్ని రంగాలలో రాణిస్తారని ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.వెల్దండమండల కేంద్రం లోని మోడల్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేను బ్యాండ్‌తో ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో ఒక గదిలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ అధ్యక్షతన ఎమ్మెల్యేమాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నారని, అన్ని కులాలను ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి వారికి అన్ని హంగులతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు కల్వకుర్తి నియోజకవర్గాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరైనట్లు తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రావాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి చదువు కంప్యూటర్ మీదనే ఆధారపడి ఉందని, జీవితంలో ఒక భాగం అయిందని అన్నారు.ఇప్పటికే మండలంలోని పాఠశాలల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు, అట్టి నిధులతో పాఠశాలలను అభివృద్ధి పరుస్తామని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ విన్నపం మేరకు విద్యార్థుల డైనింగ్ హాలుకు నిధులు మంజూరు చేస్తామనిహామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీసింగ్, తహసిల్దార్ కార్తీక్ కుమార్, ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎంఈఓ చంద్రుడు,మాజీ సర్పంచుయెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పార్టీ నాయకులు సంజీవ్ కుమార్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, మట్టవెంకటయ్యగౌడ్, పత్యనాయక్, పుల్లయ్య,రషీద్, శ్రీనివాస్‌యాదవ్, రాజశేఖర్, ఎర్ర శ్రీనుముదిరాజు,కృష్ణ ముదిరాజు, రమేష్, నారాయణ, కృపానందంతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉన్నారు.

# రూ.82 కోట్లతో శంఖుస్థాపనలు

◆ నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

◆ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు3 ప్రభాతవార్త :** ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో రూ.82 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఈనెల 4 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకూ అన్ని మండలాల్లో ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేయనున్నామని వివరించారు. ప్రజాపాలనలో భాగంగా రాబోయే ఐదు రోజులలో చేపట్టనున్న కార్యక్రమాలను మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుద్ రెడ్డి వివరించారు.4వ తేదీన బాలానగర్,రాజాపూర్, 5వ తేదీన నవాబపేట, జడ్చర్ల టౌన్, 6 వతేదీన జడ్చర్ల మండలం, జడ్చర్ల టౌన్, 7 వ తేదీన మిడ్జిల్, 8 వ తేదీన ఊర్కొండ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.4 వ తేదీన బాలానగర్ మండలంలోనిగంగధారిపల్లిలో పంచాయితీ భవనానికి శంఖుస్థాపన, బాలానగర్ ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్‌కు ప్రారంభోత్సవాలు ఉంటాయని చెప్పారు. గౌతాపూర్, నందారం, నేరెళ్లపల్లిలో విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణానికి, పెద్దబావితాండా, పలుగు తాండా, తిరుమలగిరి గ్రామాల బీటీరోడ్ల నిర్మాణానికి, పెద్దరేవల్లిలో సీసీ రోడ్‌నిర్మాణానికి, చిన రేవల్లిలో అంగన్‌వాడి భవన నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామన్నారు. అలాగే అదేరోజున రాజాపూర్ మండలంలోని రంగారెడ్డి గూడలో విద్యుత్ సబ్ స్టేషన్, సిమెంటు రోడ్ల నిర్మాణానికీ, నాన్ చెరువు తాండాలో పంచాయితీ భవన నిర్మాణానికీ, చెన్నవెల్లిలో అంగన్ వాడీ భవన నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు.దీంతో పాటుగా సోమ్లా నాయక్ తాండా, రాజాపూర్, దొండ్లపల్లిలో బీటీ రోడ్ల నిర్మాణానికి కూడా శంఖుస్థాపనలు చేస్తామని తెలిపారు. 5వ తేదీన నవాబుపేట మండలంలోని కేశవరావుపల్లిలో పంచాయితీ భవనానికీ, కూచూరులో అంగన్ వాడి భవన నిర్మాణానికీ, నవాబుపేటలో సీసీ రోడ్ నిర్మాణానికి, చౌడూరు గవర్నమెంట్ హైస్కూల్‌లో టాయిలెట్ల నిర్మాణానికీ, తీగలపల్లి గేటు వద్ద బీటీ రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అదేరోజున సాయంత్రం జడ్చర్ల అంబేద్కర్ కళాభవన్ లో జరిగే కార్యక్రమంలో మెప్మా మహిళా గ్రూపుల సభ్యులకు రూ.1.50 కోట్ల రుణాలను పంపిణీ చేస్తామన్నారు. 6వ తేదీన జడ్చర్ల మండలంలోని ఎక్వాయిపల్లి, పెద్ద ఆదిరాలలో సీసీ రోడ్ల నిర్మాణానికి, చిన్న ఆదిరాల, గుట్టకాడిపల్లి, మర్రిచెట్టు తాండా, బోయలకుంట క్రాస్ రోడ్ లో బీటీ రోడ్ల నిర్మాణానికీ, ఆలూరులో అంగన్ వాడి, శిఖరగానిపల్లిలో పంచాయితీ భవన నిర్మాణానికీ శంఖు స్థాపనలు చేస్తామని తెలిపారు. అలాగే జడ్చర్ల పట్టణంలోని 27వ వార్డు ఇందిరానగర్, 6 వ వార్డు పాత బజార్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ల నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని చెప్పారు.7వ తేదీన మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి, బైరంపల్లి, దోనూరు, వాడ్యాల, కేజీబీవీ స్కూల్, మసిగుండ్లపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి, చిల్వేరులో అంగన్ వాడి భవన నిర్మాణానికి, బోయిన్ పల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి, మిడ్జిల్‌కొత్తపల్లి డబుల్ రోడ్ బీటీరోడ్ నిర్మాణానికి శంఖుస్థాపనలు చేస్తామని మ్మెల్యే చెప్పారు.8వ తేదీన ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి, జకినాలపల్లి,ఇప్పలపహాడ్‌లలో సీసీ రోడ్ల నిర్మాణానికీ, రాచాలపల్లిలో బీటీరోడ్డు నిర్మాణానికీ, జకినాలపల్లిలో కొత్త చెరువు నిర్మాణానికీ, గుండ్లగుంటపల్లిలో అంగన్‌వాడి భవన నిర్మాణానికీ శంఖుస్థాపనలు చేస్తామని అనిరుధ్‌రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలి

### నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



మాట్లాడుతున్న నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో స్పెషల్ పార్టీ పోలీసులు కీలకపాత్ర వస్తారని జిల్లా పోలీసలకు వెన్నెముకగా ఉంటూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ పార్టీ పోలీసులు అత్యవసర సమయంలో 24/ 7 జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని సూచించారు. పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైనదని మారుతున్న పరిస్థితుల క్రమంలో స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తు విధుల్లో కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ సమయంలో అల్లర్లు జరిగినప్పుడు, ధర్నాలు,రాస్తారోకోల సమయంలో సమయమానంతో ఉండాలని పైఅధికారుల సూచనల మేరకు నడుచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విచక్షణకోల్పోకుండా ప్రజల హక్కులను కాపాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత మన పైన ఉన్నదని గుర్తించుకోవాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పోలీస్ శాఖ ప్రతిష్ట మరియు ప్రజలకు పోలీసుల పట్ల ఉన్న గౌరవం దిగజారకుండా చూడాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి సిబ్బంది పైనే ఉన్నదని తెలిపారు. పోలీసులు తమ వృత్తి నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవాలని ఎస్పి తెలిపారు. పోలీసు శాఖలో ఎవరైనా ఎలాంటి తప్పులు చేసిన యావత్ పోలీసులకు చెడ్డ పేరు వస్తుందని, కావున ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా క్రమశిక్షణ తప్పితే శాఖ పరిరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే ట్రైనింగ్ లో నేర్చుకున్న అన్ని గుర్తుపెట్టుకోవాలనిఏలాంటి విధులైననిర్వర్తించే విధంగా మానసకంగా, దృఢత్వంతో, ఆత్మవిశ్వాసంతో ఉండాలని ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. అలాగే జిల్లా పోలీసుల సంక్షేమం కోసం స్పెషల్ పార్టీ పోలీసులకు ప్రత్యేక రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జీతంతో పాటు అన్ని ఫుల్ టిఏ, డిఏలు ఇవ్వడం జరుగుతుందని, అందరికీ వీక్లి ఆఫ్ ఇవ్వాలని ఆర్ఐ కి సూచించారు. స్పెషల్ పార్టీ పోలీసులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిరెస్ట్ సమయంలో ఉదయంపిటి సాయంత్రం స్పోర్ట్స్ నిర్వహించడం జరుగుతుందని అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అలాగే స్పెషల్ పార్టీ పోలీసులకు ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని ఎలాంటి సమస్యలుఉన్న ధైర్యంగా నేరుగా తమను సంప్రదించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, ఆర్ఎస్సైలు శివశంకర్, రాములు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## నేడు పీయూలో జాతీయ వ్యవస్థాపక దినోత్సవం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 3 ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీ లో ఎంబిఏ విభాగం ఆధ్వర్యంలో జాతీయ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్ ఎగ్జిబిషన్ కమ్ సేల్ బ్రోచర్‌ను వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 4 న పీ యూ క్యాంపస్ లో విద్యార్థులలో సృజనాత్మకత, కమ్యూనికేషన్, ధర, ప్రకటనలు మరియు ప్రచారం వంటి నైపుణ్యాలను పెంపొందించడం కోసం ఈ వేడుకలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ డీ డాక్టర్ మధుసూదన్ రెడ్డి , కన్వీనర్ డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్, కోకన్వీనర్ డాక్టర్ కె నాగసుధ, అధ్యాపకులు డాక్టర్ జావీద్‌ఖాన్, డా.ఎం. అరుంధతిరెడ్డి, ఎంబిఏ విద్యార్థులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

**దేవరకద్ర, డిసెంబరు 3 ప్రభాతవార్త :** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కార్తీకమాసం ముగింపు సందర్భంగా దేవస్థానంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది కార్తీకమాసం ముగింపు సందర్భంగా పలు పూజా కార్యక్రమాలను శివాలయంలో నిర్వహించడం వస్తుంది. అందులో భాగంగానే దేవాలయంలోని శివాలయంలో అర్చకుడు తరిమల హరి శంకర శర్మ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి అలంకరించి ప్రత్యేక అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

**దేవరకద్ర,డిసెంబరు 3 ప్రభాతవార్త:** దేవరకద్ర లోని రైతు వేదిక వద్ద మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాజేంద ర్ అగర్వాల్ తెలిపారు. యాసంగి వరి నారుమడి యాజమాన్యం పద్ధతి పై ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 10గంటలకు ఈ వీడియో కాన్ఫరెన్స్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి కోరారు.

## 9న సోనియా గాంధీ జన్మదిన వేడుకలు విజయవంతం చేయాలి

**ఉప్పునుంతల,డిసెంబరు3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఈనెల 9 న ఘనంగా జరుపుకోవాలని ఐఎన్‌టియుసి తాలూకా అధ్యక్షుడు మహబూబ్‌అలీ పిలుపునిచ్చారు. అదే విధంగా ఐఎన్‌టియుసి ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్న ఈ వేడుకలకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, సిపిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా.చిక్కుడుఅనురాధ,మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ , అచ్చంపేట పాల శీతలికరణ చైర్మన్ నరసయ్య యాదవ్, జిల్లా గ్రంథాలయకమిటీ చైర్మన్ గంగాపురంరాజేందర్‌లు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నందున నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి తాలుక అధ్యక్షుడు మహబూబ్ అలీ పిలుపు నిచ్చారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**కృష్ణ, డిసెంబరు3 ప్రభాతవార్త:** ప్రాథమిక పాఠశాల ముదుమల్లో మధ్యాహ్న భోజనాన్ని స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ కలీం పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం గురించి విద్యార్థులను రుచి, నాణ్యత, శుభ్రత, తదితర అంశాలపై అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఫుడ్ సేఫ్టీ కమిటీ గురించి అడిగి తెలుసుకుని ప్రతి రోజూ జాగ్రత్త వహించాలని సూచించారు. యంపిడిఓ జానయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు గెజిటెడ్ ఉపాధ్యాయుల వినతి

**కృష్ణ, డిసెంబరు 3 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లాలోని, మాగనూరు మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మురళీధర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు బాపురెడ్డిలను ఆహారం కలుషితమైన విషయంలో సస్పెన్షన్ చేసిన సంగతి తెలిసిందే. వీరు ఉద్యోగము పట్ల నిబద్ధతతో పనిచేస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చినారు. వారు ఈ విషయంలో తీవ్ర మానసిక క్షోభను అనుభవి స్తున్నారు. జిల్లాలోని అందరూగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని వీరి సస్పెన్షన్ ఎత్తివేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అందువల్ల జిల్లాలోని అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన బాధ్యతల నుండి ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను మినహాయించాలని,మధ్యాహ్న భోజనపథకం బాధ్యతను అక్షయ పాత్రకు అప్పగించాలని కోరుకుంటూ గెజిటెడ్ ప్రధానోపా ధ్యాయుల సంఘం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని లేఖలో కోరారు.

## భవన నిర్మాణానికి భూమి పూజ

**మాగనూర్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో 12లక్షల రూపాయలతో నూతన అంగన్ వాడి భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎస్ పాఠశాలను సందర్శించి అక్కడున్న టువంటి సమస్యలు తెలుసుకుని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు పాఠశాలలో తరగతి గదులు మరియు విద్యార్థిని విద్యార్థులకు మూత్రశాలలు లేనందువల్లతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా త్వరలోనే గదుల నిర్మాణం పనులు మరియు మరుగుదొడ్లను నియమించడానికి కృషి చేస్తానని తప్పకుండా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలంటూ అనంతరం సీఎం సహాయ నిధి చెక్కులను అభ్యర్థులకు పంపిణీ చేయడం జరిగింది.

## ప్రజా పాలన విజయోత్సవాలకు నిరసనగా నేడు బిజెపి బైక్ ర్యాలీ

**మక్తల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలకు నిరసనగా నేడు బిజెపి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మక్తల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాధారణ ఎన్నికల సందర్భంగా గత ఏడాది రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి కూడా అమలుకు నోచుకోవడం లేదన్నారు. ప్రజా సంక్షేమాన్ని, పాలనను గాలికి వదిలేసి కేవలం ప్రచార ఆర్భాటం కోసమే ప్రభుత్వం పని చేస్తున్నదని ఆయన విమర్శించారు. దీన్ని నిరసిస్తూ చేపట్టిన బైక్ ర్యాలీకి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.సమావేశంలో నాయకులు జి.బలరాం రెడ్డి, జయానంద్ రెడ్డి, కనకరాజు,నల్లే నర్సప్ప, అశోక్ గౌడ్, దండు రాఘవేంద్ర, చీరాల రామ్ మాధవ్, భరత్ కుమార్ పాల్గొన్నారు.

## స్నేహితుడికి ఆర్థిక సాయం

**కోయిలకొండ, డిసెంబరు 3 ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాల్య స్నేహితుడైన మండలంలోని అంకిళ్ల గ్రామానికి చెందిన రఘునాథ్ కు 1999 2000 పదవ తరగతి బ్యాచ్ కోయిలకొండ స్నేహితులు రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. రఘునాథ్ అనారోగ్యానికి గురయ్యారని విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రఘునాథును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయములో ఆదుకున్న తోటి స్నేహితులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో ఎం రామస్వామి, రాఘవేందర్, వేణు చారి, దిలీప్ శర్మ, రఘువీర్ యాదవ్, రాఘవేందర్, కృష్ణ చారి, రవీందర్ గౌడ్, కృష్ణయ్య, వెంకటేష్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో హనుమంతుడి పడిపూజ

**బిజినేపల్లి, డిసెంబరు3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నంది వడ్డేమాన్ రహదారిలో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో హనుమంతుడి పడిపూజ నిర్వహించారు. హనుమంతుని మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలమధ్య పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజనేయుడికి ఎంతో ఇష్టమైన తమలపాకులతో పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం ఆంజనేయ నామస్మరణ మధ్య మార్మోగింది అనంతరం భక్తులకు అంతటి గణేష్ దంపతులు భక్తులకు స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామచందర్ శివ రఘుబాబు బాల్ రెడ్డి సురేష్ ప్రకాష్ మహేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందూ స్వాముల అక్రమ అరెస్టులు, దాడులకు నిరసనగా ర్యాలీ

**మహబూబ్‌నగర్‌బ్యూరో, డిసెంబరు3 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్లో హిందూ స్వాములపై జరుగుతున్న దాడులు, అక్రమ అరెస్టులను నిరసిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం నుంచి న్యూటౌన్, బస్టాండ్, బాల గంగాధర్ తిలక్ చౌరస్తా నుండి క్లాక్ టవర్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో హిందు ఐక్య వేదిక కన్వీనర్ సీమ నరేందర్ స్వామి ఆధ్వర్యంలో కంచి కామకోటి పీఠం స్వాములు అన్ని ధార్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం హిందు ఐక్యవేదిక ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ గను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి జిల్లా అధ్యక్షుడు మద్ది యాదిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ వసంతం వెంకటేష్, ఇస్కాన్ జిల్లా ప్రతినిధులు కొండన, రాజా మల్లేష్, మెట్టుకడి శ్రీనివాస్, కూర్మన్న, పడకుల బాలరాజు, నాత్మల్, సురేష్ దూద్, అంజయ్య, సతీష్ కుమార్, నలిగేశి లక్ష్మినారాయణ, రెబ్బ విగ్నేష్ కాంత్, రఘు శర్మ, శ్రీకాంత్ శర్మ , శివ నాగలక్ష్మి, గాయత్రి,మఠం మయుర్నాథ్, శివకుమార్, మనోజ్, కుమార్, సంపత్, సందీప్ పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**ఇటిక్యాల, డిసెంబర్3 ప్రభాతవార్త:** త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గంలో ఏఐసీసీ కార్యదర్శి చత్తిస్‌ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్‌కు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించి అల్లంపూర్ నియోజకవర్గం వెనకబాటుకు గురైందని ప్రజా ప్రభుత్వంలో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చోటు కల్పించాలని అల్లంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి మాజీ సర్పంచ్ జోగులరవి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ ను కలిసి కోరారు. మంగళవారం సాయంత్రం జోగులాంబ బాల బ్రహ్మేశ్వరస్వామి ఆలయ దర్శనానికి రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరు కాగా శివ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో జోగుల రవి సత్కరించారు.

## రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కారం చేయాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు3 ప్రభాతవార్త:**రాజీ మార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన పోలీస్ మీటింగ్లో ఈ నెల 14న శనివారం రోజున జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని నారాయణపేట జిల్లాలో ఉన్న 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న అన్నీ రకాల కేసులు, పోలీస్ అధికారులకు 6500 ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 నుంచి 100 వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజలు 14న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం పొందాలని ఈ సందర్భంగా కక్షిదారులకు తెలిపారు. తదుపరి ఈ సందర్భంగా జిల్లా సబ్ డివిషనల్ పోలీస్ ఆఫీసర్ లింగయ్య మాట్లాడుతూ డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ లో న్యాయ మూర్తి ఇచ్చిన టార్గెట్ దృష్టిలో పెట్టుకొని 90 వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వీంధ్య నాయక్, ఉమర్, ఫార్హీన్ బేగం, జాకీయ్య సుల్తానా మరియు డి.ఎస్.పి లింగయ్య, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ కే లక్ష్మిపతిగౌడ్, నాగేశ్వరి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ బలప్ప, సురేష్ కుమార్, మెనూ మరియు డిఆర్‌ఓ రాంచందర్, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్‌లు పాల్గొన్నారు.

## గడిలా పాలనను అంతమొందించం

◆ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్

**కొత్తకోట డిసెంబరు 3 ప్రభాతవార్త:** గడీలా పాలనను బద్దలు కొట్టి నేటికీ ప్రజా విజయానికి సంవత్సరం పూర్తి అయిందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిచుపల్లి యాదవ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్టింగ్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గుల్ల బాబు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాబు, మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి, మాసన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెసిబి రాములు, మోహన్ రెడ్డి, వనపర్తి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ డిసి శ్రీకాంత్, దిలీప్ రెడ్డి, ముస్తఫా, పస్పుల రమేష్,అంజి యాదవ్ వల్గుమాన్ శ్యామ్, మతిన్ అజీజ్ అలీ, సాయిరాం, మాజీ సర్పంచ్ సంధ్యపాగ అంజీ, లక్ష్మి నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ప్రజా పాలన విజయోత్సవాలు

**ఆత్మకూరు డిసెంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఆత్మకూరు పట్టణం లో మంగళవారం రోజు ప్రజా పాలన విజయోత్స వాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ల నేతృత్వంలో పట్టణంలోని బాల పరమేశ్వర స్వామి దేవాలయం, పోలీస్ స్టేషన్ ఆవరణలో చెత్తాచెదారాన్నిశుభ్రం చేసి ప్రజాపాలన విజయోత్స వాలను నిర్వహించుకున్నారువారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రజాపాలన ఉత్సవ అలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చైర్పర్సన్ తదితరులతో పాటుగా వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు డూప్లికేట్ నంబర్ ప్లేట్లు ఉపయోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

**నారాయణపేట టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కేంద్రంలో యాద్గిరి ప్రధాన రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక యమహా 1+100 ద్విచక్ర వాహనం పైన స్పెండర్+ నెంబర్ వేసుకొని నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఒక వాహనంపై మరొక వాహనం నెంబర్ వేసుకొని నడుపుతున్న నారాయణపేటకు చెందిన ఉమేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇతను తన ఆర్ఎక్స్ 100 ద్విచక్ర వాహనంపై స్పెండర్ + బండికి చెందిన నెంబర్ వేసుకొని తిరుగుతుండగా ఈరోజు వెహికల్ చెకింగ్ లో పట్టుకొని అతనిపై కేసు నమోదు చేసి బండిని సిజ్ చేయడం జరిగిందని మండల పరిధిలో ఎవరైనా సరైన నెంబర్ ప్లేట్ లేకుండా కానీ వేరే నెంబర్ ప్లేట్ తో గాని వాహనాలను నడిపినట్టు అయితే కేసు నమోదు చేసి అట్టి వాహనంను సీజ్ చేయడం జరుగుతుంది. వాహనాలకి అధిక శబ్దాలు వచ్చే వేరే సైలెన్సర్లను వాడిన నెంబర్ ప్లేట్ల స్థానంలో ఇతరత్రా రాతలు రాసిన అట్టి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీని విజయవంతం చేద్దాం

**నారాయణపేట టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను,ఇస్కాన్ ప్రతినిధిని అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా గురువారం జిల్లా కేంద్రంలో హిందు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు హిందూ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ డాక్టర్ రాంబాబు తెలిపారు. మంగళవారం హనుమాన్, షిర్డీ సాయిబాబా హారికట్టాలని వారు కోరారు. ఆలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని హిందు వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు స్వచ్ఛందంగా మూసివేసి రెండు గంటలు ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన ర్యాలీకి ఆదిత్య పరాశ్రీ స్వామి హాజరవుతారన్నారు. మానవాళికి సేవలు చేస్తున్న ఇస్కాన్ సంస్థను నిషేధించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. మైనార్టీలు హిందువులపై మత మౌఢ్యంతో దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడులకు పాల్పడుతున్న అల్లరి మూకలను కఠినంగా అణచి వేయాలన్నారు.అమాయక హిందువులపై దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగించేలా ప్రపంచ దేశాలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ నిరసన ర్యాలీ సుభాష్ రోడ్డులో గల అవధూత్ మఠం నుంచి ప్రారంభమై సత్యనారాయణ చౌరస్తా దగ్గర మనవహారంగా ఏర్పడి ర్యాలీ పూర్తవుతుంది. అనంతరం ఐదు మంది కలిసి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నిరసన ర్యాలీకి హిందు బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్.ఎస్.ఎస నగర చాలక్ డా.మధుసూదన్ రెడ్డి,విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి ప్రవీణ్, ఉపాధ్యక్షుడు శివరాజ్, అఖిల భారత అయ్యప్ప సేవ సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పిసిసి అధ్యక్షుని కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు

**ఇటిక్యాల, డిసెంబరు3 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ మంగళవారం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ దర్శనానికి హాజంయ్యారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, అలాగే అలంపూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిసి శాలువతో సత్కరించి పూల బొకే అందించి ఆయనకు స్వాగతం పలికారు.

# వరి ధాన్యాన్ని తక్కువ రేటుకు విక్రయించుకోవద్దు

\- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



రైతులకు పలు సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 3 ప్రభాతవార్త:** రైతులు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవద్దని, రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరతో పాటు సన్న రకానికి 500ల రూపాయల బోనస్ అందిస్తుందని, రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల గ్రామ రైతు వేదిక వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వాహకులకుపలు సూచనలు చేశారు. సన్నరకం వరికి రూ.500ల బోనస్ ఇవ్వాలన్నారు. ఎంత ధాన్యం కేంద్రానికి వచ్చిందని ఆయన ఆరా తీశారు. రైతులనుంచి ప్రతీ ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తామని, ట్రాన్స్‌ఫోర్ట్, గోనె సంచులు, ఎలాంటి కొరత లేకుండా చర్యలుతీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.రైతులు తొందరపడి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యం అమ్మి నష్టపోవద్దని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఆయన రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు అసౌకర్యం జరగకుండా వెంటనే రైస్ మిల్లుకు తరలించే ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో కలెక్టర్ రైతులకు కీలక సూచనలు చేశారు. తక్కువ రేటుకుఅమ్ముకోవద్దని తెలిపారు. ప్రభుత్వం ద్వారానే అమ్ముకోవచ్చుని, పూర్తి గిట్టుబాటుధరతో పాటు సన్న రకానికి 500ల బోనస్ లభిస్తుందన్నారు. తేమ శాతం పరిశీలించి వెంటనే కొనుగోలు చేసి అందుకు 3 రోజుల్లోనే డబ్బులు రైతుల ఖాతాలో నేరుగా జమ చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉన్న నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని వెంటనే సరి చేస్తామని తెలియజేశారు. కలెక్టర్ వెంట వరి కొనుగోలు కేంద్రం నిర్వహణకులు రైతులు తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

\-నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి



మహిళలకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబరు 3 ప్రభాతవార్త:** అర్హులైన పేద ప్రజలందరికి నూటికి నూరు శాతం రాష్ట్ర సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆవరణలో మహిళా సంఘాలకు మూడు కోట్ల 85 లక్షల 90 వేల రూపాయల రుణాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా తాను పనిచేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు దరిచేరాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ప్రవేశ పెట్టిందని తెలిపారు. అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాలలో విద్యా వైద్యం వ్యవసాయ రంగాలపై దృష్టి సారించడంతో పాటు ప్రజల కనీస అవసరాలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. మునిసిపాలిటీలో ప్రతి కాలనీలో రహదారిలను ఏర్పాటు చేయడం జరిగిందని, అతి త్వరలో జిల్లా కేంద్రంలో 550 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ దుస్తులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సురేష్, మున్సిపల్ చైర్మన్ కల్పన, కౌన్సిలర్లు కొత్త శ్రీనివాసులు, సునేంద్ర, నిజాముద్దీన్, జక్క రాజు, ప్రజా ప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఏడాదిలో అభివృద్ధి చేసింది శూన్యం

◆ జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బిజెపి అధ్యక్షుడు రామచంద్రారెడ్డి

**ఇటిక్యాల, డిసెంబరు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో గ్రామాలలో అభివృద్ధి పనులు చేసింది శూన్యమని 420 హామీలను ఇచ్చి అవి చేయకుండా మరిచిపోయిందని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని జిల్లా బిజెపిపార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో ఇచ్చిన 6 గ్యారంటీలు. 66 మోసాల పేరుతో గద్దెనెక్కి ఏడాది పాలన పూర్తి అవుతున్న సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూబిజెపి పార్టీ ఆధ్వర్యంలో అల్లంపూర్ నియోజకవర్గం లోని శాంతినగర్ లో గల వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో అల్లంపూర్ నియోజకవర్గ బిజెపి కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేయగా ఆ సమావేశానికి నియోజక వర్గము నుండి బిజెపి నాయకులు. కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించగా జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.బిజెపి కార్యకర్తలు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని మహాలక్ష్మి. గృహ జ్యోతి.గ్యాస్ సబ్సిడీ.ఇందిరమ్మ ఇండ్లు.రైతు భరోసా. సన్నవడ్లకు బోనస్.కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామంటూ తెలంగాణ రైతులను నట్టేట ముంచారని. అదేవిధంగా వృద్ధులకు 4 వేల రూపాయల పింఛన్. వికలాంగులకు 6 వేల పింఛన్ ఇస్తామని చెప్పి వారిని మోసం చేశారని ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తెలం గాణ రాష్ట్రాన్ని మరింత అప్పులపాలు చేశారని తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగే అర్హత లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. గద్వాల.అల్లంపూర్ నియోజకవర్గంలో ఎన్నో హామీలు ఇచ్చారని ఏ ఒక్కటి చేయకుండా ప్రభుత్వం విఫలమైందన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా చివరి ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని.అలంపూర్‌నియోజకవర్గంలో మల్లమ్మ కుంట జూలకల్. వల్లూరు.రిజర్వాయర్లు పూర్తి చేస్తామని ఐజలో డిగ్రీ కాలేజీ. బాలికల జూనియర్ కాలేజీ అల్లంపూర్ చౌరస్తాలో మినీ ఆర్టిసి డిపో బస్సు, అదేవిధంగా రహదారుల ఆధునీకరణ వంటిఏ ఒక్కహామీ నెరవేరలేదని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు హామీలను ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. ఈ సమావేశంలో అల్లంపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు రాజ గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు కేకే రెడ్డి, మధుసూదన్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్ శర్మ ఇటిక్యాల, ఎర్రవల్లి మండలాల పార్టీ అధ్యక్షులు అబ్దుల్లా, జగదీశ్ రెడ్డి, ఈశ్వర్, నాగ మల్లయ్య, నాగేశ్వర్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు నరసింహులు, రామకృష్ణ, సంజీవరెడ్డి, గోపాలకృష్ణ, నరసింహ శెట్టి, మురళి, జగన్‌మోహన్‌రెడ్డి, వెంకటేష్, నాగ మద్దిలేటి, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జడ్చర్లలో ప్రజాపాలన వారోత్సవాలు



ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్పర్సన్ పుష్పలత, కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, డిసెంబరు 3 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజా పాలన వారోత్సవాలుప్రారంభించారు. మంగళవారం వారోత్సవాల్లో భాగంగా జడ్చర్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన మున్సిపల్ సిబ్బంది కృష్ణ, వినయ్‌కుమార్ ను కమిషనర్ లక్ష్మారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం ప్రజలు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తా

జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్

**కొత్తకోట డిసెంబరు 3 ప్రభాతవార్త :** కొత్తకోట శాఖ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసుకునే దిశగా అడుగులు వేద్దామని వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ అన్నారు. మంగళవారం కొత్తకోట శాఖ గ్రంథాలయాన్ని జిల్లా సెక్రెటరీ మనోజ్ కుమార్ తో కలిసి సందర్శించి..పాఠకులతో మాట్లాడిశాఖ గ్రంథాలయం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠకులు శాఖ గ్రంథాలయంలో బాత్రూంలు నిర్మించి పాఠకులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్న కిటికీలకు కర్టెన్లు ఏర్పాటుచేసి బయట నుండి వచ్చే దుమ్ముదూలి నుండి తమను కాపాడాలని కోరగా నూతన చైర్మన్ గోవర్ధన్ సాగర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సిబ్బంది తేజ,శ్రీనివాసులు, కొత్తకోట శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ తాజోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



మహిళా సంఘాలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**మక్తల్, డిసెంబర్ 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎంరేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని, ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నింపడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అర్బన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగినకార్యక్రమంలో మహిళా సంఘాలకు చేయూతగా మంజూరైన రూ.3కోట్ల 83లక్షల విలువ గల చెక్కులను ట్రైనీ కలెక్టర్ గరీమ నురుల్లాతో కలిసి ఆయన అందజేశారు. అలాగే మున్సిపాలిటీకి నూతనంగా మంజూరైన జెసిబి వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ భోగేశ్వర్లు,కౌన్సిలర్లు చీరాల సత్యనారాయణ, మొగులప్ప, జగ్గలి రాములు, నాయకులు గణేష్ కుమార్, రవి కుమార్, మల్లికార్జున్, రహీం పటేల్, శాలం పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే చెల్లించాలి

**నారాయణపేట టౌన్,డిసెంబరు3 ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న 3 డిఎలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, ఇటీవల పదవి విరమణ పొందిన ఉద్యోగస్తూ లకు గ్రాట్యూవెటి కమ్యూనికేషన్ జిపియఫ్‌ను విడుదల చేయాలనివిశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మనోహర్‌ప్రసాద్‌గౌడ్, కార్యదర్శి సంతోష్ కుమార్, రాష్ట్ర నాయకులు సూర్య ప్రకాష్ మండల అధ్యక్షులు జయంతిర్థ డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఎచ్ ఎస్ ద్వార విశ్రాంతి ఉద్యోగులకు కార్పొరేట్ హాస్పిటల్ లో ఉచితంగా వైద్య సదుపాయాలు కల్పించాలని, ఈకుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, ఎంఎస్.కుమార్, తమ్మళి సత్యనారాయణ, చందులాల్, బాస్కర్, సత్యనారాయణ తో బాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**కొల్లాపూర్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలోని శ్రీవాణి విద్యానికేతన్‌లో దివ్యాంగ సోదరులకు శాలువాలు పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర పీసీసీ కార్య నిర్వాహక కార్యదర్శి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగినేని జగదీశ్వరుడు వికలాంగులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా రంగినేని జగదీశ్వరుడు మాట్లాడుతూ దివ్యాంగులను గౌరవించాలని వారి మేధస్సు ను వారు చేసిన సేవలను కొనియాడారు. దివ్యాంగ సోదరులు ఏ ఇతరులకు తీసుపోరని వారి పట్ల మానవత్వంతో ఉండాలని సభ్య సమాజం శక్తి వంచన లేకుండా వారికి సహకరించాలని కోరారు. దివ్యాంగ సోదర సోదరీమణులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకల సౌకర్యాలు గౌరవపూర్వకమైన వేతనాలను కల్పించి వారిని ఆదుకోవాలని కోరారు వారికి మనోధైర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జమీల్ అహ్మద్ ఖాన్, వెంకటస్వామి, జావేద్ ఖాన్ పాల్గొన్నారు.

**అడ్డాకుల, డిసెంబరు3 ప్రభాతవార్త:** అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం (ఐడిపిడి) సందర్భంగా మండల వనరుల కేంద్రంలో మంగళవారం నాడు మండల విద్య అధికారి వి. కురుమూర్తి ఆధ్వర్యంలో దివ్యాంగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా 1998 నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 3వ తేదీన నిర్వహించబడే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ పురస్కరించుకొని సమాజంలోని వికలాంగు లహక్కులను ప్రోత్సహించడానికి స్థానికంగా ఉన్న వివిధ సంస్థలు కలిసిరావాలని 2009 విద్య హక్కు చట్టం వచ్చినప్పటి నుంచి దివ్యాంగులకు కూడా చదువు ఆరోగ్యం,ఉద్యోగం తదితర హక్కులు పొందే అవకాశం ఏర్పడింది. ఈ అవకాశాలను ఉపయోగించుకొని దివ్యాంగులు అభివృద్ధి కావాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా దివ్యాంగులకు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఫిజియోథెరపిస్ట్ అక్బర్,స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఆంజనేయులు, శంకర్, ఐఆర్‌పి శివశంకర్, సిఆర్పి చెన్నయ్య, వికలాంగుల విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొత్తకోటలో ఆశ కార్యకర్తల ధర్నా

**కొత్తకోట డిసెంబరు 3 ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ పల్స్ పోలియో సర్వే డబ్బులను చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు మంగళవారం కొత్తకోటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో ఆశా కార్యకర్తలు చేసిన లెప్రసీ సర్వే డబ్బులు పెండింగ్ లో ఉన్నాయని 2024 లో చేసిన పల్స్ పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆశలకు చెల్లించడం లేదని ఆరోపించారు. ఇంటర్ ఎగ్జామ్స్ గ్రూప్ 3 ఎగ్జామ్స్ డ్యూటీలు చేసినవారికి ఎలాంటి గౌరవేతనం ఇవ్వకుండా ఒట్టి చేతులతో పంపించారని మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఆశలకు 18,000 ఫిక్స్ వేతనం అమలు చేస్తామని ప్రభుత్వంహామీ ఇవ్వడం జరిగిందని నేటికీ ఆశలను పట్టించుకోకపోవడం మరి దారుణమని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న లెప్రిసి పల్స్ పోలియో సర్వే నిధులు ఇవ్వడం లేదని మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం అన్యాయమని అన్నారు.అనంతరం మెడికల్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మంజుల, పుష్ప, అర్చన, సంతోష, రజిత, రేణుక, చంద్రకళ,పాలెం మంజుల, చిట్టెమ్మ,భాగ్య, స్వాతి,పద్మ,శ్వేత,గీత, కాంచన పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం

**మాగనూరు, డిసెంబరు 3 ప్రభాతవార్త:** మండలంలోని బైరంపల్లి గ్రామం నుండి నేరడగం బీటీ రోడ్డు వరకు మట్టి రోడ్డు వేసేందుకు ఎస్డిఎఫ్ స్పెషల్ ఫండ్ కింద రూ. 65 లక్షల మంజూరు కాగా రోడ్డు పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ మొరం తరలించేందుకు ఏలాంటి రాయల్టీ కట్టకుండానే ఆ ఊరు చెరువు నుండి మొరాన్ని తరలిస్తున్నాడు. అక్రమంగా తరలిస్తున్న మొరంను అడ్డుకోవాల్సిన అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. రోడ్డుకు మొరం వేయించిన తర్వాత రోడ్డురూరల్ తో తొక్కించకుండా నాణ్యత లోపిస్తున్నందున రోడ్డుకు సంబంధించిన అధికారులు నిర్లక్ష్యం విడి ఇకనైనా ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చి, రోడ్డును నాణ్యతగా వేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## టాటా ఏస్ ఆటో ఢీకొని 8 మందికి గాయాలు

**బాలానగర్ డిసెంబరు 3 ప్రభాతవార్త:** బాలానగర్ మండల కేంద్రంలో తాహసిల్దార్ కార్యాలయం ముందు ఎదురెదురుగా వస్తున్న టాటా ఏస్ మరియు ఆటో ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి, టాటా ఏస్ డ్రైవర్ కి స్వల్ప గాయాలయ్యాయి.

## పెండింగులో ఉన్న లెప్రసి, పల్స్ పోలియో సర్వేల డబ్బులు వెంటనే విడుదల చేయాలి

**మాగనూరు,డిసెంబరు3 ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న లెప్రసి సర్వే డబ్బులు, 2024 పల్స్ పోలియో డబ్బులు నేటి వరకు ఇవ్వలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ఉద్యక్షుడు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.నాగరత్నంకు మంగళవారం రోజు వినతి పత్రం అందజేశారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతనే డిసెంబర్ 2నుండి చెపట్ట లెప్రసీ సర్వేను ప్రారంభించాలని కోరారు. ఆశాలకు ఇచ్చే వారి పారితోషకమే అరకొరగా ఉండగా సర్వేల పేరుతొ ఆశలతోవెట్టిచాకిరి చేయించుకోవడం తగదని అన్నారు. కమిషనర్ కార్యాలయంలో అడిగితే బడ్జెట్ ముందే పంపాము అంటున్నారు .జిల్లాలో బడ్జెట్ రాలేదు అంటున్నారు. మొత్తానికి ఆశాలకు వైద్యాధికారులు రిక్త హస్తం చూపిస్తున్నారు అని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆశ యూనియన్ మాగనూర్ మండల అధ్యక్షురాలు శాంతమ్మ కృష్ణమండల అధ్యక్షురాలు గౌరమ్మ,పద్మ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

**దేవరకద్ర, డిసెంబరు3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, హామి ఇచ్చిన ఆరు గ్యారంటీ లు అమలు పరచకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నందున భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు ఈ నెల 5వ తేదిన బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని బిజెపి నాయకులు తెలిపారు. తదనంతరం కొత్తకోటలో సభ నిర్వహించ బడుతుందని అలాగే ఛార్జ్ షీట్, ప్రెస్‌మీట్ నిర్వహించడం జరుగుతుదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ, సంవత్సరం పాలన గడవక ముందే ప్రజా వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ భరత్ భూషణ్ , వనపర్తి అసెంబ్లీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, సభ్యత్వ అసెంబ్లీ ఇంచార్జ్ నారాయణ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు కృష్ణంరాజు, రామకృష్ణ రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి , సంగాల రవీందర్ రెడ్డి, రవీందర్ గౌడ్ ,దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి రాచాల రాజు,నరెందర్, కొండరెడ్డి, నరసింహ, గోవర్ధన్‌రెడ్డి, బడుగుల రాజేందర్ ,రాము, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు వ్యాపారి హత్య కేసును ఛేదించిన వనపర్తి జిల్లా పోలీసులు



నిందితుల నుండి రికవరీ చేసిన బంగారం, డబ్బు, వెండి నగలు

(మొదటి పేజీ తరువాయి)

అట్టి విషయాన్ని నిందితులు జగదీశ్, ముకేష్ లకు చెప్పగా వారు కూడా ఒప్పుకునారు. పతకం ప్రకారం నవంబర్ 21న రమేష్ తన తో పాటు నిందితులు జగదీశ్, ముకేష్ లను జైపూర్ నుండి జడ్చర్ల పట్టణానికి రప్పించాడు. వారిని తీసుకొనిరావటానికి వెళ్ళుచున్న దీపక్ కు శేషు, ఫోన్ చేసి తనకు ఇవ్వాల్సిన డబ్బులు ఇస్తే నేను మహబూబ్‌నగర్ వెళ్ళాలని చెప్పగా, దీపక్ తన బొలెరో లో రాజస్తాన్ నుండి వచ్చిన ఆ ముగ్గురిని జడ్చర్ల నుండి బూత్పూర్ మీదుగా బిజినేపల్లికి వస్తూ పథకం ప్రకారం వారిని ముగ్గురిని మంగనూర్ గ్రామంలో ఆంజనేయస్వామి గుడివద్ద దింపేసి, బిజినేపల్లిలో తన షాప్ కు వచ్చిన బంగారు వ్యాపారి శేషుకి తను ఇవ్వవలిసిన పాత బాకి డబ్బులు ఆరు లక్షల 50 వేలు ఇచ్చాడు. మహబూబ్‌నగర్ కు వెల్లుతున్నానని చెప్పిన శేషును పథకం ప్రకారం నేను కూడా మహబూబ్‌నగర్ కు వస్తున్నానని శేషు ను తన బొలెరో లో ఎక్కించుకొని పతకం ప్రకారం మంగనూరులో ఆ ముగ్గురిని తన కారులో ఎక్కించుకొని కొద్ది దూరం వెళ్ళిన తరువాత నిందితుడు జగదీశ్, రమేష్ లు కలిసి, శేషును పిడుగుద్దులు గుద్దడంతో స్పృహ కోల్పోయాడు. శేషు చేతిలో ఉన్న ఫోన్ ను తీసుకొని హైవే పై నీల్లున్న వాగులోకి విసిరేసారు. చిన్నంబావి మండలం వెలగొండ గ్రామ సమీపంలో స్పృహలోకి వచ్చిన శేషును ఆ నలుగురు కలిసి అక్కడే అదే బొలెరో లో తువాలతో ముక్కు నోరు మూసి ఉపిరి ఆడకుండా చేసి చంపి బిటి రోడ్ ప్రక్కన గుంతలో పడవేసి మృతుని వద్ద ఉన్న బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లి సాక్షం ఉండకూడదని అతని ఖాలీ బ్యాగ్ లో శేషు వస్తువులు బట్టలు పెట్టి బుద్దారం గండి చెరువులో పడవేసినట్లు నిందితులు నలుగురు వారు చేసిన నేరం ఒప్పుకున్నారు. ఈ హత్య కేసులో నిందితుల వివరాలు ఏ-1 గా దీపక్ మాలి, తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు 24 సం.లు, గురబచ్చరాజ్ గ్రామం, చంద్రావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం మండలం, నాగర్ కర్నూల్ జిల్లా, ఏ-2: రమేష్ మాలి, తండ్రి షోహన్ లాల్ మాలి, వయస్సు: 22 సం.లు, దవస్టియోకా బస్ గురబచ్చరాజ్ గ్రామం, చండావల్ నగర్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం, ప్రస్తుతం బిజనపల్లి గ్రామం, మండలం, నాగర్ కర్నూల్ జిల్లా, ఏ-3: జగదీష్ భార్వాడ్, తండ్రి భైరారం, వయస్సు: 26 సం.లు, మేఘ్వల్కో బస్, హిరవాస్ గ్రామం, గుదరాం సింగ్ మండలం, సోజత్ తాలూకా, పాలీ, ఏ-4: ముఖేష్ మేఘ్వాల్ తండ్రి ఉమరాం, వయస్సు: 27 సం.లు, మలియోంక బస్, గురబచ్చరాజ్ గ్రామం, చండవల్ మండలం, సోజత్ తాలూకా, పాలీ జిల్లా, రాజస్తాన్ రాష్ట్రం ప్రాంతాలకు చెందినవారుగా పోలీసులు పేర్కొన్నారు. నిందితుల నుండి రికవరీ చేసిన డబ్బు నగలు మొత్తం విలువ 70 లక్షల 6 వేలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు, ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ చూపిన వనపర్తి సీఐ, కృష్ణ, సిసిఎస్ సీఐ, రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, సి సి ఎస్ ఎస్సైలు, రామరాజు,వేణు తిరుపతి రెడ్డి, గోపాల్‌పేట ఎస్సై నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీసు సిబ్బందిని క్యాష్ రివార్డ్ తో జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అబినధించారు. ఈ సమావేశంలో వనపర్తి జిల్లా అదనపు ఎస్పి రాందాస్ తేజావత్, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, సిసిఎస్ సీఐ రవిపాల్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసిఎస్ ఎస్సైలు రామరాజు, వేణు, తిరుపతి రెడ్డి, గోపాల్‌పేట ఎస్సై నరేష్, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, పోలీసు సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు వనపర్తి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి

**పెబ్బేరు డిసెంబరు 3 ప్రభాతవార్త:** పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని పెబ్బేరు - వనపర్తి రోడ్డు నిర్మాణానికి నిధులు అన్నీ రెడీగా ఉన్నా ప్రభుత్వం రోడ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఎందుకు ఇవ్వడం లేదని పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం ప్రశ్నించారు. మంగళవారం వనపర్తి వెళ్లే రోడ్డులో అకాల వర్షం కురవడం వల్ల బురదగా, గుంతల్లో నీళ్లు ఎక్కువగా ఉన్నందున రాకపోకలకు ఇబ్బందిగా మారిందని బాటసారులకు, వాహనదారులకు గుంతల్లో కింద పడే ప్రమాదం పొంచి ఉన్నందున త్వరగా ప్రభుత్వం మేల్కొని టెండర్లు వేసి పనులు పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ కరుణశ్రీ, వైస్ ఛైర్మన్ కర్రెస్వామి, పాలకవర్గ సభ్యులు మెయిన్ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. వరి మొక్కను తీసుకొచ్చి గుంతల్లో నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పెబ్బేరు సుభాష్ చౌక్ నుండి అంబేడ్కర్ కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి, డ్రైనేజీ నిర్మాణం,కరెంట్ పోల్స్ షిఫ్టింగ్ కోసం నిధులు అందుబాటులో ఉన్నాయని, వాటి ఆమోదానికి పాలకవర్గం తీర్మాణాలు కూడా చేసిందని చెప్పారు. అయినా రోడ్ల నిర్మాణం ఎందుకు చేపట్టడంలేదని,ఎమ్మెల్యే మేఘారెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏదో చేస్తుందని ఓట్లు వేసిన పాపానికి పెబ్బేరు ప్రజలు నరకం అనుభవిస్తున్నారని ఫైర్ అయ్యారు. రోడ్ల విస్తరణ పనులకు కాంగ్రెస్ నేతలే అడ్డు తగులుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించమని అధికారులను ఆదేశించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పాలకవర్గంఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. వీరి ధర్నాతో గంటసేపు ట్రాఫిక్ జాం కాగా పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నాను విరమింపజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్వతి, సుమతి, చిన్న ఎల్లా రెడ్డి, పద్మ, రామకృష్ణ, తెరాస నేతలు దిలీప్ రెడ్డి, వనం రాములు, సాయినాథ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలి

**పెబ్బేరు డిసెంబరు 3 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని వరి కొనుగోలు కేంద్రాలను రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లు సందర్శించారు. వర్షాలకు ధాన్యం తడిచిపోకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి రెవెన్యూ కలెక్టర్ ఆదేశించారు. అలాగే మిగిలిన వాటిపై టర్పలిన్ కవర్లు కప్పెందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పెబ్బేరు పట్టణానికి చెందిన సాయిగోపాల రైస్ మిల్లును సందర్శించారు. కలెక్టర్ ధాన్యం నిల్వలపై రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు ఎప్పటికప్పుడు ధాన్యాన్ని గవర్నమెంట్ కు పంపించాలని లేనిపక్షంలో ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.

## బాల్య వివాహానికి సహకరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**నారాయణపేట టౌన్, డిసెంబరు 3 ప్రభాతవార్త:** బాల్య వివాహానికి సహకరించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని మద్దూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్ సూపర్వైజర్ కే.రూప ఫిర్యాదు చేసిన ఘటన మంగళవారం దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. అందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కేతనపల్లి గ్రామానికి చెందిన ప్రసాద్ (25)తో సేడం తాలూకా గుల్బర్గా జిల్లా మోద్నే గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ (16) మైనర్ బాలికతో నవంబర్ 11వ తేదీన వివాహం జరిపేందుకు నిర్ణయించారు. అప్పట్లో సమాచారం తెలుసుకున్న ఐసిడిఎస్ అధికారులు పెళ్లిని అడ్డుకొని చిన్నారిని సి డబ్ల్యూ సి కార్యాలయానికి తరలించారు. తాజాగా మంగళవారం దామరగిద్ద పీఎస్ లో ఫిర్యాదు చేశారు. విషయంపై స్పందించిన ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉరి వేసుకుని గ్రామపంచాయతీ సిబ్బంది రాజు మృతి

**పెబ్బేరు డిసెంబరు 3 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలోని పాత సుగురు గ్రామానికి చెందిన జూదం రాజు గ్రామపంచాయతీ ట్రక్టరు నడుపు తుండేవాడు.అనివార్య కారణాలవల్ల మంగళవారం తెల్లవారుజామున ఉరివేసుకొని చనిపోయారని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఇతను గ్రామపంచాయతీ సిబ్బంది గా పర్మినెంట్ అయ్యాడని కొంతకాలంగా ఆర్థిక పరిస్థితి బాగాలేనందున అప్పుడప్పుడు వాలా కుటుంబ సభ్యులతోనూ తెలియజేసేవాడు. దీనికి గల పూర్తి వివరాలు ఎంక్వయిరీ చేస్తున్నామని పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు

## అయిజలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**అయిజ డిసెంబరు 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మార్కెట్ సబ్యర్డ్ నందు మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని సంతోషిమాత మేప్మా ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, మున్సిపాలిటీ ఛైర్మన్ చిన్న దేవన్న , జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ నీలి శ్రీనివాసుల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నరకాలకు బోనస్ 500రూపాయలు అందించడం ఉందని తేమశాతం 17 ఉండి, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 సాధారణ రకం వరి ధాన్యానికి 2300 రూపాయల రైతు గిట్టుబాటు ధరను రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం నిజంగా హర్షించదగ్గ విషయం అని రైతులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన

**గద్వాల డిసెంబరు 3 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో మల్దకల్ మండలం తహసీల్దార్ ఎండీ జుబేర్ మోహిన్ ఉద్దీన్ డిప్యూటీ తహసీల్దార్ ఝన్సీ రాణి ఆర్ఐ నాగిరెడ్డి అధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారథి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే మల్దకల్ మండలంలోని బిజ్వారం,అమరావాయి, పెద్దపల్లి గ్రామాలలో ఆట పాటలతో పర్యటించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండలం డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఐ ప్రజలు అధికారులు, కళాకారులు భూపతి ,రమదేవి, హజ్రత్, కృష్ణ ,స్వామి, కేశవులు పాల్గొన్నారు

# అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదు

**దివ్యాంగుల ఉన్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 3 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, దివ్యాంగులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరయ్యారు. డిసిసిబి ఛైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని,వాటిని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి రూ.4 వేల పెన్షన్ అందుతుందని, త్వరలోనే పెన్షన్ సాయాన్ని రూ. 6 వేలకు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపారు.వనపర్తి జిల్లాలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా మెడికల్ కాలేజీ సమీపంలో 1000 చదరపు గజాలలో షెల్టర్ ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ ద్వారా అనుమతులు జారీ చేయించడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గానికి చెందిన ఇల్లు లేని దివ్యాంగులకు ఇందిరమ్మ ఇల్లు లబ్ది చేకూర్చేందుకు



దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అంగవైకల్యం శరీరానికే తప్ప మనసుకు కాదని, ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని చెప్పారు. ప్రతి ఒక్కరుదివ్యాంగులను గౌరవించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ లక్ష్మమ్మ, వనపర్తి మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకుల మహేష్, డిఆర్డిఓ ఉమాదేవి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంక్షేమశాఖ సిబ్బంది అరుంధతి,రాంబాబు, భాస్కర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

**■ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 3 ప్రభాతవార్త:** తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి ఉదయం లేచినప్పటి నుండి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మూడవ రోజైన మంగళవారం మున్సిపాలిటీ దినోత్సవం నిర్వహించారు. వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మున్సిపాలిటీ దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికులకు ఫంక్షన్ హాల్లో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులు, వాటర్ మెన్, ఎలక్ట్రిసిటీ పని చేసే వారిని శాలువాలతో సన్మానం చేసి ప్రశంసా పత్రాలను అందజేశారు. అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు ఏకరూప దుస్తులు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు 20 సంఘాలకు రూ. 2 కోట్ల 30 లక్షల యాభై వేల రూపాయల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా శాసన



పారిశుద్ధ్య కార్మికులతో ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సభ్యులు మాట్లాడుతూ.. మున్సిపల్ సిబ్బంది బాగా పనిచేసి వనపర్తి జిల్లాను అద్దంలా తీర్చిదిద్దారని కొనియాడారు.అనంతకు ముందు డిసెంబర్ 3న తెలంగాణా ఉద్యమకారుడు శ్రీకాంతా చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యమాన్ని రగలించి ముందుకు తీసుకువెల్లడంలో శ్రీకాంత చారి ఘనకీర్తిని సాధించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, ఇతర అధికారులు, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2 కే రన్‌ను ప్రారంభించిన కలెక్టర్

**గద్వాల డిసెంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ ఎక్స్ రోడ్ నుండి 2కే రన్ నిర్వహించడం జరిగింది. 2కే రన్ ను జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రజా పాలన విజయోసాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మంగళవారం అర్బన్ డేను పురపాలక సంఘం ఆధ్వర్యంలో 2 కేరన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు అహర భత్యం (డైట్ చార్జీలు) పెంచినట్లు తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలలోఇకముందు నాణ్యమైన సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక వైద్య శిబిరంఏర్పాటు చేసి, పారిశుద్ధ్య కార్మికులకు, మెప్మా, స్వయం సహాయక సంఘాల సభ్యులకు, మున్సిపల్ సిబ్బందికి వైద్యచికిత్సలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు,మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఈ.డి ఎస్సీకార్పొరేషన్ రమేష్ బాబు, డి.వై.ఎస్.ఓ ఆనంద్, మున్సిపల్ కౌన్సిలర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందాం : ఎమ్మెల్యే

**వనపర్తి టౌన్ డిసెంబరు3 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా వనపర్తి పట్టణంలోని చింతల హనుమాన్ ఆలయంలోని ఆంజనేయ స్వామిని మంగళవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి దర్శించుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరూ పూల బొకేలు ఇచ్చి శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించి ఒక్క సంవత్సరం పూర్తి కావడం జరిగిందనీ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు 10 లక్షలు ఆరోగ్య భీమా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు 500 కి గ్యాస్ సిలిండర్ రెండు లక్షల రుణమాఫీ 60 వేలఉద్యోగాలు భర్తీ చేసి పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి ఛైర్మన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మున్సిపల్ ఛైర్మన్ మున్సిపల్ కౌన్సిలర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## చేనేత శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన సంబరాలు

**గద్వాల డిసెంబరు3 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన గద్వాలలో 6వ తేదిన రాజోలిలో నిర్వహించే సంబరాలలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా చేనేత, జోలి శాఖ సహాయ సంచారకులు గోవిందయ్య ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 5వ తేదీన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:00 గంటలకు, అలాగే 6వ తేదీన రాజోలిలో రైతు వేదికలో నిర్వహించబడు ప్రజాపాలన కార్యక్రమాలను చేనేత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని గోవిందయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు చేనేత దుస్తులు ధరించి ఫ్యాషన్ షో నిర్వహించినున్నట్లు తెలిపారు. ఫ్యాషన్ షో లో గెలుపొందిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేయడం జరుగుతుందని, అలాగే 10 మంది సీనియర్ చేనేత కళాకారులకు సన్మానించడం జరుగుతుందని, చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ పథకం క్రింద చెక్కులుఅందించడంజరుగుతుందని ఆయన తెలియజేశారు. చేనేత వారసత్వ సంపదను కాపాడుకునే విధంగా చేనేత కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## భూత్పూర్ మున్సిపాలిటీలో ప్రజాపాలన విజయోత్సవాలు

**భూత్పూర్,డిసెంబరు 3,ప్రభాతవార్త :** ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్యశిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం నిషేదం పట్ల మున్సిపల్ అధికారులు,సిబ్బంధి,పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఆరోగ్య సిబ్బంధి మున్సిపల్ కార్యాలయం నుంచి భూత్పూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ర్యాలీని మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌ప్రారంభించి,ర్యాలీలో పాల్గొన్నారు. భూత్పూర్‌జాతీయ రహదారి-44 కూడలిలో పండ్లు, కూరగాయల చిరు వ్యాపారులను స్వయంగా కలిసి వారికి ప్లాస్టిక్ వాడకం నిషేదమని తెలియజేస్తూ వారికి అవగాహన కల్పించారు.మున్సిపల్ కార్మికులకు కిట్లుపంపిణీ చేశారు. మున్సిపాలిటీలో ఉత్తమ సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల్ని చైర్మన్ శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు మేనేజర్ శంకర్‌నాయక్, సూపరిన్‌టెండెంట్ నర్సింహులు,స్వచ్ఛ్ సర్వేక్షణ్ ఇంచార్జీ శివప్రసాద్‌తో పాటు పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ మాధురి, సీహెచ్‌ఓ అయూబ్‌ఖాన్,స్టాఫ్ నర్సు స్వాతి ఇతర మున్సిపల్ సిబ్బంధి,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

**గోపాల్ పేట డిసెంబరు 3 ప్రభాతవార్త:** ఇంటి ఆవరణలో ఉడుస్తుండగా ప్రమాద వశాత్తు విద్యుత్ షాక్ తగిలి మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాదకర ఘటన మంగళవారం గోపాల్ పేట మండల పరిధిలోని మున్ననూరు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు .. గోపాల్‌పేట మండలంమున్ననూర్ గ్రామానికిచెందిన ఎరుకలి యాదమ్మ (36) మంగళవారం తన ఇంటి ముందు వాకిలి ఉడుస్తుండగా 11 కె.వి విద్యుత్ వైరు తెగితన ఇంటి ముందు ఉన్న సర్వీస్ వైర్ పై పడడం తో సపోర్టుగా ఉన్న బైండింగ్ వైరు కింద పడడంతో దానిని పట్టుకొని చేతితో పక్కన పెట్టడానికి పోయి యాదమ్మ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది.పోలీసులుసంఘటన స్థలానికి చేరుకొని వనపర్తి ఏరియాఆసుపత్రిలో మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి శవాన్నికుటుంబ సభ్యులకు అప్పగించారు మృతురాలి కుమారుడు వలిగిశివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

## మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం

**వనపర్తి టౌన్ డిసెంబరు 3 ప్రభాతవార్త:** భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందనీ స్వాతంత్ర్య ఉద్యమంలో వివిధ రంగాల్లో చేసిన సేవ ఆయన పేరును గణనీయంగా పెంచిందనీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం స్వతంత్ర సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అక్టోబర్ 1934లో భారత జాతీయ కాంగ్రెస్ బొంబాయి సమావేశానికి అధ్యక్షత వహించాడనీ ఆయన తెలిపారు. ఏప్రిల్ 1939లో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్ రాజీనామా చేసిన తరువాత, అతను అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ బ్రహ్మం చారి, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు, జయసుధ మధు గౌడ్, పాషా నాయక్, వినోద్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, గోపాల్ పేట్ మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి, ఎండి రహీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు లోను కావొద్దు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసు శాఖ అంటేనే క్రమశిక్షణకు మారుపేరని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అంకిత భావంతో సేవలందిస్తూ వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. నేరాల నియంత్రణ కొత్త టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ పోలీసులకు మంచి గుర్తింపు ఉన్నదని, చట్టబద్ధమైన పౌరులుగా మీసేవలను చూసి సమాజం గౌరవించేలా ఉండాలన్నారు. ప్రతిఒక్కరూ క్రమశిక్షణ, నిబద్దతతో పనిచేసి పోలీస్ వ్యవస్థకు కృషి చేయాలని, మహబూబ్‌నగర్ జిల్లాకు,తెలంగాణ పోలీస్‌కు, మంచి పేరుతేవాలని ఎస్పీ కోరారు.సంపాదన రావడం అనేది మనకు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇస్తుంది, కానీ అదే సమయంలో బాధ్యత కూడా పెరుగుతుంది.డబ్బును నీళ్లలాఖర్చు చేయడం కాదు, అవసరాలను గుర్తించి, ప్రాధాన్యతలను నిర్ణయించి, కొంత భాగాన్ని భవిష్యత్తు కోసం పొదుపు చేయడం చాలా ముఖ్యం. ఆర్థిక శ్రేయస్సు కోసం మంచి ప్లానింగ్ అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ,సురేష్‌కుమార్,డిటిసి డీఎస్పీనర్సింలు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఐటికోర్ సిబ్బందిమరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రూప్ 4 పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నియామకపత్రాలు

**వనపర్తి ప్రతినిధి డిసెంబరు 3 ప్రభావార్త:** టీజీపీఎస్సి గ్రూప్ 4 పరీక్షలో అర్హత సాధించి, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు బుధవారం పెద్దపల్లి జిల్లాలో నియామకపత్రాలు అందుకునేందుకు బయలుదేరనున్నారని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. వనపర్తి జిల్లా నుంచి గ్రూప్4 పరీక్షలో అర్హత సాధించిన 179 మంది అభ్యర్థులు సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరంతా బుధవారం ఉదయం 5:30 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుంచి4ప్రత్యేక బస్సుల్లో పెద్దపల్లి జిల్లాకు బయలుదేరన్నట్లు చెప్పారు. ఎంపికైన 179 మంది అభ్యర్థులను 25 శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.వీరంతా బుధవారంనియామక పత్రాలు అందుకున్నఅనంతరం ఆయాశాఖల్లోచేరతారని కలెక్టర్ తెలిపారు.

## దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు

**గోపాల్ పేట డిసెంబరు 3 ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా గోపాల్‌పేట్ మండల విద్యాధికారి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మానవ వనరుల కార్యాలయంలో దివ్యాంగులైన విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి విజేతలైన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సాధారణ వ్యక్తుల కంటే దివ్యాంగులలో ప్రత్యేకమైన శక్తి యుక్తులు ఉంటాయని వారిని ప్రోత్సహించడం మనందరి కర్తవ్యం అని ఆయన అన్నారు. మండల నోడల్ అధికారి జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర)పాఠశాల ప్రధానోపాధ్యాయులురమాకాంత్ మాట్లాడుతూ దివ్యాంగులైన వారికి తోడ్పాటునందిస్తే వారు చరిత్రను సృష్టించగలరని దృష్టి లేని వారు బ్రెయిలీ లిపి ఆధారంగా అభివృద్ధి సాధించగలరని స్టీఫెన్ హాకింగ్‌వంటి దివ్యాంగుడు సైతం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాడని గుర్తు చేశారు.

## ఘనంగా శ్రీకాంతా చారి వర్ధంతి

**వెల్దండ, డిసెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీకాంతా చారి తొలి ప్రాణ త్యాగమే రాష్ట్ర ఏర్పాటుకు పునాది పడిందని, రాష్ట్రం కోసం తన నిండు ప్రాణాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అమరుడు శ్రీకాంతాచారి అని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నిరంజన్, లింగం ముదిరాజ్, ప్రసాద్, శ్రీనివాస్, రవి గౌడ్, హనుమంతు.గంగాధర్, నారాయణ, శేఖర్, రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘణపురం డిసెంబరు 3 ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి ఊది వీరమరణం పొందిన శ్రీకాంత్ ఆచారి కి ఘనంగా నివాళులర్పించారు.మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కమ్మరి గోపి ఆధ్వర్యంలో శ్రీకాంత్ ఆచారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో చెరుకుగా పాల్గొని 2009 నవంబర్ 29వ తేదీన కెసిఆర్ అరెస్టుకు నిరసనగా హైదరాబాదులోని ఎల్బీనగర్ చౌరస్తాలో ఇంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడని. ఐదు రోజులు మృత్యువుతో పోరాడి జైతెలంగాణ అంటూ నినాదాలుచేసి వీరామరణం పొందాడని చెప్పారు. మాజీ ఉపసర్పంచ్ బుచ్చిబాబు గౌడ్ మంగలి నరేందర్. విజయ్ కుమార్ సేమియా నాయక్ పోలిశెట్టి ప్రసాదు తానాజీ తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ మద్దతు ధర పెంపుపై పాలాభిషేకం

**కొత్తకోట డిసెంబరు 3 ప్రభాతవార్త:** పామాయిల్ రైతులకు మద్దతు ధర పెంపుపై రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి చిత్రపటాలకు రైతులు కొత్తకోట చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ రైతులకు గతంలో పామాయిల్ గెలలు టన్నుకు 13 వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, దేవరకద్ర నియోజకవర్గం శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి ఒక టన్నుకు 21400 రూపాయలకు పెంచడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎన్ జే బోయోజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, నాయకులు జే సుభాష్, అంజన్న యాదవ్, రాములు యాదవ్, బుచ్చన్న నాయుడు, శ్యామ్ సుందర్ రెడ్డి, మాదన్న నాయుడు, ఎండి మగ్బుల్,రైతు సంఘం అధ్యక్షులు ఎస్ వెంకటేష్. శాంతన్న, రాములు, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌కి వినతి

**కొల్లాపూర్, డిసెంబరు 3 ప్రభాతవార్త :** ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ డా.షమీమ్ అక్తర్‌కి జనసేన పార్టీ తరఫున పార్టీలో ఉన్న మాదిగ నాయకులు మంగళవారం వర్గీకరణకు అనుకూలంగా తమ వైఖరి వెల్లడించడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మద్దతుతో వారి సూచన మేరకు జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్‌గౌడ్ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తూ..ఎస్సీ కులాల్లో ఐక్యతకు మాదిగ, మాల, ఉపకులాల మేధావులు, విద్యావంతులు ఉద్యమకారులు ఐక్యతకు కృషి చేయాలని తెలియజేశారు. జనసేన పార్టీ నాయకులు భైరపోగు సాంబశివుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశంపై మూడు దశాబ్దాలుగా మాదిగలు, ఉప కులాలు చేస్తున్న ఉద్యమాన్ని తెలంగాణ జనసేన పార్టీ లో ఉన్న మాదిగల నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుపరచి 59 ఉపకులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించి న్యాయం చేయాలని ఏక సభ్య కమిషన్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు ముకురాల కృష్ణ, రమేష్, స్వామి,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.